ఆంధ్ర వాహిని (అట్టావా) నిర్వహించిన 1988 శ్రీరామనవమి కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ.

# "ఏదేశమేగినా..."

తెమిర



ప్రొఫెసర్ రాజారావు అట్టావాలో సెటిలయిన ప్రవాసాంధ్రుడు. అతని భార్య జానకి కూడా కంప్యూటర్ ఆపరేటర్‌గా అక్కడే వుద్యోగం చేస్తోంది. నలభయ్యో పడిలో పడ్డప్పటికీ చక్కటి ఆరోగ్యంతోబాటు సహజమైన అందచందాలతో చూడ చక్కని జంట అనిపిస్తారు.

పదహారేళ్ళ రాధ, పదమూడేళ్ళ రమణ వారి సంతానం. రాజారావు యూనివర్సిటీలో ఎలక్ట్రానిక్స్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాడు.

ఆ రోజు అతని హృదయం సంతోషంతో పరుగులు తీస్తోంది. కారు గరాజ్‌లో పార్క్ చేసి మూడంగల్లో ఇంట్లోకి చేరుకున్నాడు.

"జానీ... జానీ..."

"అబ్బబ్బ యేవిటండీ ఆ గావుకేకలు... కిచెన్‌లో వున్నా" జానకి కిచెన్లోంచి పలికింది.

రాజారావు పిల్లిలా అడుగులేస్తూ వెళ్ళి జానకిని వెనక నుంచి పొదివి కౌగిలించుకున్నాడు.

"అబ్బ యేవిటండీ! మీరు రోజురోజుకీ చిన్న పిల్లాడిలా అవుతున్నారు. వదలండి, లేకపోతే ఇక్కడ మీకిష్టమైన బంగాళా దుంపల వేపుడు మాడిపోతుంది" జానకి బెదిరించింది.

"వో అలాగా, సరే ఇప్పటికిలా వదిలేస్తున్నాను. అదే చేత్తో వో స్ట్రాంగ్ కాఫీ పెట్టెయ్."

"ఏవిటే! శ్రీవారు చాలా హుషారుగా వున్నారు. కారణం?"

"చాలా పెద్దదే. ఇవాళ్టి నుంచి మీవారు అంటే యీ ఘనత వహించిన రాజారావుగారు హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ అయ్యారు" రాజారావు టార్జాన్‌లాగా గుండెల మీద పిడికిలితో నాటకీయంగా కొట్టుకుంటూ



## బి.ఎన్. భాషితాలు

— వాస్తుశిల్పి బి.ఎన్. రెడ్డి





వివేకం

చెప్పేవాడు చాదస్తం చెపుతుంటే
వ్రాసేవాడు వాస్తవాలు వ్రాయకపోతే
వివేక మున్నవాడెవడూ వినడు
ఇంగిత జ్ఞానమున్నవాడెవడు చద వడు—

కాలం

నీవయసు తెచ్చిన యౌవనం
కష్టపడి సంపాదించిన ధనం
నీ చుట్టూ వున్న మందీమార్బలం
అన్నింటినీ కాలం హరించేస్తుంది—





ఆలోచించు

లోకం నన్ను గుర్తించలేదని
బాధపడేకన్నా
లోకాన్ని నేను గుర్తించావా అని
ఆలోచించడం మిన్న—

అన్నాడు.

"నిజంగా... ఆ శ్రీరామచంద్రుడు మనల్ని కరుణించాడన్న మాట" జానకి సంతోషంతో భగవంతుణ్ణి తలచుకుంది.

"కష్టపడి స్వయం ప్రతిభా సంపత్తులతో సాధిస్తే మధ్యలో భగవంతుడు కరుణించాడంటావేమిటి. భారత దేశం వదిలి పదిహేనేళ్ళయినా ఇంకా 'నా దేశం, నా సంస్కృతి' ప్రతి దానికీ భగవంతుడిని తలచుకోవటం లాంటి చాదస్తాలు మానలేదు." రాజారావు ఎద్దేవా చేశాడు.

"మీరెన్ని చెప్పినా నేను మారను" అంటూ కాఫీ కలపటంలో నిమగ్నమయ్యింది.

రాజారావు పై వదులుచేసుకుని డ్రాయింగ్ రూమ్‌లో పేపర్ చూస్తున్నాడు.

జానకి ట్రేలో రెండు కప్పుల్తో వచ్చింది. రాజారావుకో కప్పందించి తనో కప్పు తీసుకుంది.

"ఆ పేపర్ రోజూ వుండేదే. ముందీ వుత్తరం చదవండి" జానకి వుత్తరం ఇచ్చింది.

"ఆ యేముందిలెద్దూ. పదిహేనేళ్ళ నుంచి రాస్తున్నదేగా మీ నాన్నగారు. ఇండియా వొకసారి వచ్చి వెళ్ళండంటూ. వాళ్ళ చాదస్తం కాకపోతే వాళ్ళక్కడ బాగానే వున్నారు. మనమూ బాగానే వున్నాం. ఇకపోతే ఆ దేశంలో యేం వుందని! అన్నిటికీ కొరతే. టాలెంట్‌కీ ప్రోత్సాహం లేదు. వేలి ముద్రలేసే మంత్రికున్న విలువ పవర్ సైంటిస్ట్‌కి గాని, ఇంజనీర్‌కుగాని, డాక్టర్‌కు గాని లేదు. నిరక్షరాస్యులైన ప్రజలను కులమత పగ్గాలతో కట్టిపడేసి రాజ్యమేలతారక్కడ" రాజారావు ఆవేశంగా అన్నాడు.

"కావచ్చు... లొసుగులూ, లోపాలు ప్రతి దేశంలోనూ వుంటాయి. అంతమాత్రాన మనం పుట్టి పెరిగిన దేశం మనది కాదనుకుంటామా. ఒక కవి గారన్నట్టు 'నాదు జన్మభూమి కన్న నాక మెక్కడుందీ! సురలోక మెక్కడుందీ...' అని నా కనిపిస్తుందండీ ఎప్పుడూ. ఒక్కసారి వెళ్ళి చూసొద్దామండీ..." జానకి బతిమాలింది.

"నువ్వొత్త సెంటిమెంటల్. చూద్దాంలే" రాజారావు పేపర్లో లీనమయ్యాడు.

రాత్రి పదయ్యింది. రాధ ఇంకా రాలేదని జానకి గాభరాగా తిరుగుతోంది.

"జానకీ! అనవసరంగా గాభరా పడకు. రాధ చిన్న పిల్లేంకాదు. తన బాగోగులు తనే చూసుకోగలదు" రాజారావు ధైర్యం చెప్పాడు.

బయట కారు ఆగిన శబ్దమయితే కిటికీలోంచి బయటికి చూసింది జానకి. రాజారావు మాత్రం తలెత్తకుండా ఏదో జర్నల్‌కు పంపించాల్సిన ఆర్టికల్ టైప్ చేస్తున్నాడు.

రాధ కారు దిగింది. ఇంకో పక్కనుంచి ఇరవై ఏళ్ళ యువకుడు దిగాడు. అతడు కారు డిక్కీలోంచి రాధ స్పోర్ట్స్ సైకిల్ తీసి స్టాండ్ వేసి నిలబెట్టాడు. ఒకరి కళ్ళలోకి మరొకరు కాంక్షగా చూస్తున్నారు.

అతను మెల్లగా ఒంగి రాధ పెదాలను ముద్దు పెట్టుకున్నాడు.

రాధ అది తనకిష్టమే అన్నట్టుగా అతన్ని హత్తుకుపోయింది. కొన్ని క్షణాల తరువాత విడిపొయ్యారు. రాధ అతనికి 'టా టా' చెప్పి సైకిల్ గరాజ్‌లో పెట్టి పుస్తకాలు చేత్తో పట్టుకుని ఇంట్లోకొచ్చింది. జానకి కోపంతో వూగిపోతోంది.

"ఏమే ఇంతసేపెక్కడికి వెళ్ళావు. నీ వెంట వచ్చిందెవరు?"

తల్లి కళ్ళలో ఎరుపు, కంఠంలో తీవ్రత చూసి గతుక్కుమంది రాధ.

"మమ్మీ... అతను నా ఫ్రెండ్ జాన్. డేటింగ్‌కి రమ్మని ఇన్వైట్ చేసాడు. వెళ్ళాను తప్పేముంది."

జానకి కోపం పట్టలేక రాధ చెంప ఛెళ్ళుమనిపించింది.


"ఎంత పొగరే నీకు? ఇష్టమొచ్చినవాడితో ఇష్టమొచ్చినట్టు తిరుగుతూ తప్పేముందంటావా" జానకి కంఠం తారాస్థాయినందుకుంది.

రాజారావు పరుగు పరుగున మధ్యలో కొచ్చాడు.

"జానకీ నీకేం మతిపోయిందా? చాదస్తంతో డేటింగ్ అంటే ఏమిటో తెలియకుండా రాధను ఇంతలా కొడతావా. మనమున్నది భారత దేశంలో కాదని ఇక్కడ యీ దేశ పద్ధతుల ప్రకారం ఇది అతి సామాన్యమని మరచి పొయ్యావా?

డేటింగ్‌లో అమ్మాయి అబ్బాయి వొకర్నొకరు పరిశీ





ప్రఖ్యాత నాట్యాచార్యులు శ్రీ మహంకాళి సూర్యనారాయణశర్మగారికి మెమెంటో ఇస్తున్న కళా సదస్సు అధ్యక్షులు శ్రీ కందిమళ్ల నారాయణమూర్తి

లించి తెలుసుకునేందుకు వీలుంటుంది. అన్ని విధాల అభిప్రాయాలు కలిస్తేనే వొకర్నొకరు ఇష్టపడతారు. మేరేజ్ చేసుకుంటారు. 'బి, యే రోమన్ వెన్ యూ ఆర్ ఇన్ రోమ్'.

"రాజారావు కూతుర్ని వెనకేసుకొచ్చాడు. అతనికి తను చాలా అభ్యుదయ భావాలు కలవాడినని, విశాల దృక్పథం కలవాడినని గర్వం.

"అవున్లే, పెళ్ళి పెటాకులూ కాకుండా పిల్లల్ని కనటం కూడా మామూలే ఇక్కడ. కనమనండి మీ కూతుర్ని ఓ మనవడినో మనవరాలినో పెళ్ళి కాకుండా. చూసుకుని మురిసిపోదురుగాని" జానకి కోపంతో వెళ్ళిపోయింది.

రాధను బుజ్జగిస్తూ లోనకు తీసికెళ్ళాడు రాజారావు.

*　　*　　*

జానకి ప్రవర్తనలో, మాటలో అనూహ్యమైన మార్పు గమనించాడు రాజారావు. చీరలు కట్టడం మానేసి స్కర్ట్‌లు, జీన్ ఫ్యాంట్లు వేయసాగింది. మొహాన బొట్టు పెట్టడం మానేసినప్పుడు రాజారావు మనస్సు కలుక్కుమంది. తాళి పైకి కనబడకుండా లోపల వేసుకుంటోంది. ఏదో చెప్పాలనుకుని చెప్పలేకపోతున్నాడు. తనలో తనే మథన పడుతున్నాడు. కొత్త డ్రెస్సుల్లో కొత్త అందాలూహించుకుని తృప్తి చెందడానికి ప్రయత్నిస్తున్నాడు రాజారావు. ఛాందస భావాల్ని వదిలిపెట్టి మోడర్న్‌గా మారినందుకు అభినందనలు తెలిపాడు. జానకి నవ్వి వూరుకుంది.

*　　*　　*

ఒక సోషల్ ఫంక్షన్‌కెళ్ళారు. కాక్‌టైల్ పార్టీ అది. రాజారావు జానకి కూర్చున్న టేబుల్ దగ్గరొక సీట్ ఖాళీగా వుంది. ఆరడుగుల అందగాడు అక్కడికొచ్చి—

"మే అయ్ జాయిన్ యూ..." అని నిలబడ్డాడు.

"ష్యూర్ వైనాట్" రాజారావు చిర్నవ్వుతో ఇన్వైట్ చేశాడు.

"అయామ్ రాబర్ట్ స్మిత్. వైర్‌మన్ స్మిత్సన్ ఎలక్ట్రానిక్స్."

ఎలక్ట్రానిక్స్ పెద్ద కంపెనీల్లో అదొకటి.

రాజారావు తనను పరిచయం చేసుకుని, జానకిని పరిచయం చేసాడు.

మర్యాదగా ఇదివరకులాగే నమస్కారంతో సరిపెడుతుందనుకుంటే గట్టి షేక్ హ్యాండ్ ఇచ్చి రాజారావును ఆశ్చర్యపరిచింది జానకి.


డ్రింక్స్ వచ్చాయి. మామూలుగా రాజారావు, రాబర్ట్‌లు షాంపైన్ పెగ్గులందుకున్నారు. రాబర్ట్ తను తీసుకున్న పెగ్ జానకికి ఆఫర్ చేసాడు. అది తీసుకుని మళ్ళీ రాజారావును నోరు వెళ్ళబెట్టేలా చేసింది జానకి.


డాన్స్ మ్యూజిక్ స్టార్ట్‌య్యింది. రాబర్ట్ అడగ్గానే అతని చెయ్యి అందిపుచ్చుకుని అతనితో అతుక్కుని డాన్స్ చేసింది.

రాజారావు మనసు అసూయతో అసహాయంగా వుడుకుతోంది. ముళ్ళమీదున్నట్టు వుండి పార్టీ అయిపోగానే జానకిని తీసుకుని ఇంటికి వెళ్ళిపోయాడు.

బెడ్‌మీద పడుకున్నాడే గాని సిగరెట్ కాలుస్తూ సీలింగ్ కేసి చూస్తున్నాడు రాజారావు. సిగరెట్ పొగలాగే అతని బుర్రలో ఆలోచనలు సుళ్ళు తిరుగుతున్నాయి.

కనీసం మాట కూడా మాట్లాడకుండా జానకి అటు తిరిగి పడుకుంది.



తన మీద ప్రేమ తగ్గిపోయిందా? జానకి పర పురుషుల ఆకర్షణలో పడుతోందా? ఈ విషయం తేల్చుకునేదాకా తనకు నిద్ర పట్టదు.

''జానకీ'' అంటూ తనవేపు తిప్పుకుంటూ నిద్దర లేపాడు.

''ఏవిటండీ! బంగారం లాంటి నిద్ర పాడుచేసారు.'' జానకి విసుక్కుంది.

''జానకీ! నిన్నొకటి అడగాలనుకుని చాలాసేపట్నించి మథన పడుతున్నాను. పార్టీ ఎలాగుంది?''

''ఇదేనా మీరడగాలనుకున్నది. బ్రహ్మాండంగా వుంది. జీవితంలో మొదటిసారి స్వర్గాన్ని చవిచూసాను.''

జానకి తన్మయంగా అంటుంటే భరించలేక పొయ్యాడు రాజారావు.

''అంటే ఇంతవరకు నాతో నరకం అనుభవించావనేగా. ఇదంతా ఆ షాంపైన్ ప్రభావం. తాగితే తాగావు ఆ రాబర్ట్‌గాడితో అలా అతుక్కుపోయి డాన్స్ చేయాలనుందా?'' రాజారావు కోపంతో, అసూయతో తన మనస్సులోని బాధను వెళ్ళగక్కాడు.

''అందులో తప్పేముంది. ఛాందస సంకుచిత భావాలను వదలాలని 'బి యే రోమన్, వెన్ యూ ఆర్ ఇన్ రోమ్', అని అన్నారుగా.

''నా మాట నాకే అప్పగిస్తున్నావా తెలివిగా. నాకు డైవోర్స్ ఇచ్చి ఎవడితోనన్నా కులుకు'' రాజారావు కోపం తారాస్థాయినందుకుంది.

జానకి మాట్లాడకుండా తెల్ల కాగితం మీద సంతకం చేసి ''నాకూ మీతో విసుగెత్తిపోయింది. మీ సంకుచిత భావాలతో నాకు వూపిరి ఆడడం లేదు. రేపొద్దున్నే ఎక్కడికన్నా వెళ్ళిపోతాను. మీరు లేందే నేను బతకలేనా?'' కోపంగా వేరే గదిలోకి వెళ్ళిపోయి లోపల్నించి బోల్టు పెట్టుకుంది.

రాజారావు అవాక్కయిపోయాడు. తన తప్పేమీ లేదని మనస్సాక్షిని నోరు మూయించాలని ప్రయత్నం చేసి ఓడిపోయాడు.

*   *   *

'జానకీ... జానకీ...'' తలుపు తట్టాడు.

''ఏమిటే నన్ను కనీసం పడుకోనివ్వరా. అయితే ఇప్పుడే వెళ్ళిపోతా'' జానకి తలుపుతీసి సూట్‌కేస్‌తో బయటికి నడవసాగింది.

రాజారావ్ చెయ్యి పట్టుకుని ఆపాడు.

''జానీ... జానీ... నా తప్పు తెలుసుకున్నాను. నువ్వు వేరొకరిని తాకితే నే సహించలేను. నువ్వు లేంది బతకగలనా? ప్లీజ్, నన్ను అన్యాయం చేయకు.'' రాజారావు కళ్ళల్లో నీళ్ళు చూసి జానకి చలించిపోయింది. తను వేసుకున్న పథకం నెరవేరినందుకు సంతోషించింది.

''నాకు తెలుసండీ. సెక్సు పట్ల మన రక్తంలో జీర్ణించుకుపోయిన భారతీయ సంస్కృతి మీకు ఎప్పటికైనా కనువిప్పు కలుగుజేస్తుందని. ఆ నాడు డేటింగ్ పేరుతో రాధ పెళ్ళి కాకముందే అతన్ని ముద్దు పెట్టుకుంటే ఆ ముద్దు హద్దులు దాటకముందే ఆపాలనుకున్నదిందుకే. మీరేమో నాగరికత పేరుతో మనస్సాక్షిని నొక్కిపెట్టి పిల్లల్ని తప్పు దోవ పట్టిస్తుంటే చూడలేక యీ నాటకం ఆడాను. నన్ను క్షమించండి'' జానకి రాజారావు కాళ్ళను తాకుతుంటే ఆపాడు.

''లేదు జానకి. నువ్వే నన్ను క్షమించాలి. కళ్ళకు పట్టిన నాగరికత పొరలు విడిపొయ్యాయి.'' జానకిని ప్రియంగా హత్తుకున్నాడు.

*


కప్పగంతుల మల్లికార్జునరావు

సంచలనాత్మక సీరియల్

ది నీడిల్

త్వరలో ప్రారంభం



# నవోదయ రెసిడెన్షియల్ కాలేజి

13-ఎ (పోస్టాఫీసు ఎదురుగా), సంజీవరెడ్డినగర్, హైదరాబాద్ 500 038.

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి

బి.పి.సి., యం.పి.సి., యం.ఇ.సి. & సి.ఇ.సి. గ్రూపులలో ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియములకై

విద్యార్థినీ విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభము

★ ఇంటర్మీడియట్‌తోబాటు *EAMCET* కై కోచింగ్ మరియు ప్రతి వారాంతంలో *Test*

★ అనుభవజ్ఞులైన అధ్యాపకులచేత బోధన

★ బోధనా కాలము (ఉదయం 8 గం.నుండి మధ్యాహ్నం 2 గం.) తర్వాత సంబంధిత అధ్యాపకుల పర్యవేక్షణలో స్టడీ అవర్స్ ద్వారా ప్రతి విద్యార్థియెడల వ్యక్తిగత పర్యవేక్షణ.

★ బాలురకు మాత్రమే హాస్టలు సౌకర్యం కలదు. బాలికలు మరియు బాలురు *Day Scholars*గా చేరే సదుపాయము కలదు.

దరఖాస్తులు మరియు ఇన్‌ఫర్మేషన్ బ్రోచర్‌లకై Secretary పేరిట రూ. 10.00 M.O. చేసిగాని లేదా స్వయంగా చెల్లించి కళాశాల కార్యాలయమునుంచి పొందవచ్చును.

Chief advisor శ్రీ కోన రామచంద్రారెడ్డి IPS, మాజీ ఐ.జి.పి

Honorary Directors: పోతుకూచి సాంబశివరావు, ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ సభ్యులు ● విద్వాన్ తేన్నేటి వెంకటసుబ్బారావు, మాజీ ఆంగ్ల శాఖాధిపతి, KITS, వరంగల్

Academic Advisors: ప్రొఫెసర్ ఐ.వి.చలపతిరావు, మాజీ రిజిస్ట్రార్, CIEFL, హైదరాబాద్ ● ప్రొఫెసర్ బి.ఆర్. శాస్త్రి, మాజీ సంస్కృత శాఖాధిపతి, ఉస్మానియా